www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 27 మే 2023

5

కాకినాడ

సంఘ సంస్కర్త వెంకటరత్నం నాయుడు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రఘుపతి వెంకటరత్నం నాయుడు గొప్ప సంఘసంస్కర్త అని ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ శిరీష పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనం వద్ద వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో వెంకటరత్నం నాయుడు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, అడబాల సత్య నారాయణ, చందర్రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేంకటరత్నం నాయుడికి నివాళు లర్పిస్తున్న వాకర్స్ సభ్యులు

మంత్రి ధర్మానకు జ్ఞాపికను అందజేస్తున్న దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్

సత్యదేవుని దర్శించుకున్న మంత్రి ధర్మాన

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం కొండపైకి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు కుటుంబ సమేతంగా విచ్చేశారు. మంత్రి ధర్మానకు ఆలయ అధికారులు పూర్ణ కుంభం లాంఛనాలతో స్వాగతించారు అనంతరం మంత్రి స్వామిని దర్శించుకున్నారు మంత్రికి వేద ఆశీస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావుకు దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్ స్వామి జ్ఞాపికను అందజేశారు. ఆయన వెంట దేవ స్థానం ఎసి రమేష్‌బాబు, పిఆర్ఒ కృష్ణారావు, లక్ష్మీ నారాయణ వైసిపి నాయకులు మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జమీలు, బండారు ముత్యాలరావు ఉన్నారు.

సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ఎంఎల్ఎ పెండెం దొరబాబు

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

అమీనాబాద్ గ్రామంలో ఓఎన్‌జిసి నిధులు రూ.9 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి పిఠాపురం ఎంఎల్ఎ పెండెం దొరబాబు శంకుస్థాపనచేశారు. హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కారే సుధా శ్రీనివాస్, జపిటిసి గుబ్బల తులసి కుమార్, అధ్యక్షులు ఆనాల సుదర్శన్, సర్పంచులు నక్క మణికంఠ, ఉమ్మిడి మేరీ జాన్, కవర గౌరీ నాగేశ్వరరావు, రావి రమేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ కార్యదర్శికి పాతవస్తువులు అందజేస్తున్న వాకర్స్

పాత వస్తువులను అందజేయండి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరపాలక సంస్థ పాత వస్తువులను సేకరిస్తున్నందున తమకు పనికిరాని వస్తువులను అందజేయాలని బోట్ క్లబ్ వాకర్స సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ కోరారు. బోట్ క్లబ్ ఉద్యానవనంలో ఏర్పాటుచేసిన సేకరణ కేంద్రంలో సచివాలయ కార్యదర్శి ఫణీంద్ర కుమార్‌కు ఆయన పాత వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రింకు బాటిళ్లు, ప్లాస్టిక్ వస్తువులు, అట్టలు, పుస్తకాలు, దుస్తులు, బొమ్మలు, జోళ్ళు, బూటులు తదితర పనికిరాని వస్తువులన్నీ బోట్ క్లబ్ ఉద్యానవనంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అందజేయవలసినదిగా అడబాల కోరారు. కార్యక్రమంలో చందర్రావు, అడబాల సత్యనారాయణ, శిరీష, సత్యనారాయణ పాల్గొన్నారు.

అయోడిన్ లోపంతో థైరాయిడ్

ప్రజాశక్తి - కాకినాడరూరల్

థైరాయిడ్ మెడ ముందు భాగంలో సీతాకోకచిలుక ఆకారంలో ఏర్పడు తుందని, అయోడిన్ లోపం థైరాయిడ్ సమస్యకు ప్రధాన కారణమని డాక్టర్ కె.వెంకటరమణ అన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ థైరాయిడ్ నివారణ దినోత్సవం నిర్వహించారు. థైరాయిడ్ సమస్య వలన బరువు పెరగడం లేదా తగ్గడం, నిద్రలేమి, గుండె వేగంగా కొట్టుకోవడం, ఉద్వేగం, చర్మం పొడిబారడం వంటి లక్షణాలు కనబడతాయని డాక్టర్ వెంకటరమణ తెలిపారు. పెద్దవారిలో జీవనక్రియలను థైరాయిడ్ హార్మోన్లు నియంత్రిస్తాయన్నారు. అయోడిన్ ఉప్పును ఉపయోగిస్తూ, నూనె పదార్థాలను పరిమితంగా తీసు కోవాలని, తప్పనిసరిగా వ్యాయామం చేయాలని డాక్టర్ వెంకటరమణ తెలిపారు. కార్యక్ర మంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

మహానాడుకు సర్వం సిద్ధం

- నేడు ప్రతినిధుల సభ, రేపు బహిరంగ సభ
- సంక్షేమంపైనే ప్రధాన చర్చ • అంగరంగ వైభవంగా ఏర్పాట్లు
- జిల్లాకు చేరుకున్న టిడిపి ముఖ్యనేతలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

టిడిపి మహానాడుకు సర్వం సిద్ధమైంది. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని వేమగిరి ఇప్పటికే పసుపు రంగును పులుముకుంది. ఇక్కడ మహానాడుకు అంగరంగంగా ఏర్పాట్లు చేశారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల ముగింపు సభనూ ఇక్కడే నిర్వహించనుండటంతో మహానాడుకు ప్రత్యేకత నెలకొంది. రాజకీయ, సాంఘిక, ఆర్థిక, ఆరోగ్య, సంస్థాగత అంశాలపై మహానాడులో చర్చలు జరుగనున్నాయి.

అనంతరం ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఎన్నికల శంఖారావం పూరించనున్నట్లు తెలుస్తోంది. చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ ఏడాది తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరి నాలుగు లైన్ల జాతీయ రహదారి చెంతనే శుక్ర, శనివారాల్లో ఈ మహానాడు జరుగనుంది. గోదావరి జిల్లాలో టిడిపి బలోపేతానికి ఈ మహానాడు దోహదపడుతుందని నాయకులు ఆశిస్తున్నారు. ఎన్నికల సంవత్సరంలో జరిగే ఈ మహానాడులో టిడిపి మానిఫెస్టోను కూడా విడుదల చేసే అవకాశం ఉంది.

38 ఎకరాల విశాలమైన గ్రౌండ్‌లో ఆదివారం మహానాడు సభ జరగనుంది. ఆరోజు 10 నుంచి 15 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. నిర్వాహకులు ఈ మేరకు ఏర్పాట్లు చేశారు. శనివారం టిడిపి ప్రతినిధుల సభను సుమారు 15 వేల మందితో నిర్వహిస్తున్నారు. రక్తదానం శిబిరం, ఫోటో ఎగ్జిబిషన్ గ్యాలరీ, భోజన హాల్స్‌ను సుందరంగా తీర్చిదిద్దారు. హైదరాబాద్‌కు చెందిన ప్రఖ్యాత ఈవెంట్ సంస్థ కెకె ఈవెంట్స్ ఏర్పాట్లను చేస్తోంది. ఇక్కడి వచ్చే నాయకులు, కార్యకర్తలకు గోదావరి రుచులతో అతిథ్యాన్ని ఇవ్వనున్నారు. ఈ మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తరలొచ్చే నాయకులు కోసం రాజమహేంద్రవరంతో పాటు పరిసర ప్రాంతాల్లోని హోటల్స్,

సిద్ధమైన మహానాడు వేదిక

కళ్యాణ మండపాలు, గెస్ట్ హౌస్‌లు అన్నీ పది రోజులు క్రితమే బుక్ చేశారు. మహానాడు జరిగే ప్రదేశాలతో పాటు జాతీయ రహదారి పొడవునా భారీ ఫ్లెక్సీలను, కటౌట్లను ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం నగరమంతా తెలుగుదేశం పార్టీ జెండాలు రెపరెపలాడుతున్నాయి.

మహానాడు కార్యక్రమాలు నిర్వహించడానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం మధ్యాహ్నానికి రాజమహేంద్రవరం చేరుకున్నారు. మంజీరా ఇంటర్నేషనల్ హోటల్లో సాయంత్రం 5 గంటలకు టిడిపి పొలిట్‌బ్యూరో సమావేశాన్ని నిర్వహించారు. మహానాడులో ప్రవేశపెట్టే తీర్మానాలు, ఏర్పాట్లపై చర్చించారు. ఆయన మూడు రోజులు పాటు రాజమహేంద్రవరంలోనే బస చేస్తారు. వేదికపై చంద్రబాబుతోపాటు పొలిట్ బ్యూరో సభ్యులు, పార్టీ ముఖ్యనేతలు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, ఎంఎల్ఎలు, ఎంపీలు, పార్లమెంటరీ ఇన్‌ఛార్జిలు ఆశీనుల వుతారు. వేదిక మీద సుమారు 300 మంది వరకు ఉండే అవకాశం ఉంది. ఒక్కో తీర్మానంపై కనీసం ఇద్దరు చొప్పున సుమారు 50 మంది వరకూ మాట్లాడే అవకాశం ఉంది.

ప్రాంగణం ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు



జాతీయ రహదారిపై వెలసిన ఫ్లెక్సీలు

కౌలు రైతు కుటుంబంతో మాట్లాడుతున్న నాయకులు రాజశేఖర్, రాజుబాబు

ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు

కుటుంబాన్ని ఆదుకోవాలి

- ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - తాళ్లరేవు

అప్పుల బాధతో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రాజశేఖర్, వళ్ల రాజబాబు డిమాండ్ చేశారు. తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామంలో చనిపోయిన బొడ్డు గంగాధర రావు కుటుంబం ను శుక్రవారం వారు పరామర్శించారు. ఈ సంద ర్భంగా కౌలు రైతు భార్య వరలక్ష్మి, కుమార్తెలు బిజిత, మౌనిక కౌలు రైతు సంఘం నాయకులు వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. కౌలు రైతు భార్య వరలక్ష్మి మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుంచి వరుస నష్టాలు రావడం వల్ల అప్పులు పెరిగిపోయాయని పెద్ద పాప పెళ్లి కుదిరిందని ఇంతలో అప్పులు కోసం మానసికంగా బెంగపెట్టు కున్నారని అన్నారు. పురుగుల మందు తాగారని ఈ అప్పులన్నీ ఎరువులు కొట్టు వద్ద, మరో ముగ్గురు దగ్గర అప్పు తీసుకున్నామని తెలిపారు. కుటుంబ యజమాని మరణించడంతో తామంతా రోడ్డున పడ్డమన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తొలకరి పంట మునిగి దెబ్బతిందని, దాళ్వాపంట సాగునీరు లేక పంట దెబ్బతిన్నదన్నారు. సుమారు 7 ఎకరాలు కౌలు చేస్తున్నారని అన్నారు. కొంత భూమి దేవదాయ భూమి, కొంత భూమి ప్రైవేటు భూమి కౌలుకు చేస్తున్న సిసిఆర్‌సి కార్డు కోసం యజమాని సంతకం తప్పనిసరి కావడం వల్ల భూ యజమాని సంతకం లేని కారణంగా కార్డు రాలేదని అన్నారు. కనీసం ఈ క్రాప్‌లో చేర్చలేదని అయినప్పటికీ త్రిసభ్య కమిటీ విచారణ చేసి ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతు మరణానికి ఇచ్చే పరిహారం రూ.7 లక్షలు ఇప్పించాలని, కౌలు రైతు చేసిన అప్పులన్నీ తీర్చాలని, ఇద్దరు ఆడపిల్లలను చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సలాది సత్య నారాయణ, కౌలు రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

యుద్ధ ప్రాతిపదికన బీచ్ అభివృద్ధి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ బీచ్ ఫ్రంట్ పర్యాటక అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికా రులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో కాకినాడ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై కలెక్టర్ కృతికా శుక్లా పర్యాటకం, మైనింగ్, పంచాయతీరాజ్, మత్స్య, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వదేశ్ దర్శన్ స్కీంలో భాగంగా కాకినాడ బీచ్ ఫ్రంట్, హోప్ ఐలాండ్, కోరింగ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, బీచ్ రిసార్ట్స్ తదితర అభివృద్ధి పనులపై చర్చించారు. కాకినాడ బీచ్ ఫ్రంట్ అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మ్యూజికల్ ఫౌంటైన్, లేజర్ షో, గ్లాస్ బ్రిడ్జ్ తదితరాలను సందర్శకులకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. హరిత విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ ఫ్రంట్ ప్రాంతంలో అడ్వెంచర్, ఈవెంట్ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పర్యాటక ప్రాంతాల్లో ముఖ్యమైన వాటిలో ఒకటైన హోప్ ఐలాండ్‌కు బోటింగ్ సేవలు, షెల్టర్లు, గెజిబోలు, నడిచే మార్గాలు తదితరాలను సుందరీకరించి పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

కోరింగ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని మరింత పర్యాటకహితంగా తీర్చిదిద్దాలని మడ అడవుల ఔన్నత్యం, ఈ ప్రాంతంలోని వన్య ప్రాణులు తదితరాల ప్రాశస్త్యాన్ని పర్యాటకులకు వివరించేలా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎకో షాపింగ్ రూమ్‌లను అభివద్ధి చేయాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించు కుంటూ పర్యాటక ప్రాంతాల అభివద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ నిర్మాణ పనులతో పాటు కాకినాడ బీచ్ ఫ్రంట్ రిసార్ట్స్, ఫుడ్‌కోర్ట్స్, హరిత బీచ్ రిసార్ట్స్, కోరింగ రిసార్ట్స్ తదితరాలపైనా సమావేశంలో చర్చించారు. సమావేశంలో కాకినాడ జిల్లా పర్యాటక అధికారి పి.పోశయ్య, డివిఎం సీహెచ్ పవన్ కుమార్, డిపిఒ ఆర్.విక్టర్, డిఎస్‌పి కె.మురళీకృష్ణారెడ్డి, జిల్లా మత్స్య అధికారి పివి సత్యనారాయణ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి జిల్లాల పర్యాటక అధికారి పి.వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాకలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలి

కాకినాడ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని వివిధ విభాగాల్లో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో వైద్యం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖలో ఉన్న ఖాళీల వివరాలు, ఆసుపత్రుల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ కతికా శుక్లా వైద్య అధికారులతో కలిసి సమీక్షించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలన్నారు. జిజిహెచ్, డిఎంహెచ్ఒ, డిఎంఇ, ఎపివివిపి విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను గుర్తించి వెంటనే నివేదికలు పంపాలని కలెక్టరు అధికారులకు ఆదేశించారు. అన్ని ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, పారామెడికల్, టెక్నికల్ అసిస్టెంట్ సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ఆసుపత్రుల్లో జరుగుతున్న నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్.రమేష్, జిజిహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ డి.హేమలతాదేవీ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ సనత్‌కుమారి, ఎపి ఎంఎస్ఐడిసి ఇఇ కె.విజయభాస్కర్, డిఐఒ డాక్టర్ ప్రభాకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న డి.నాగార్జున్

డిఐపిఆర్‌ఒగా నాగార్జున్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -కాకినాడ

కాకినాడ జిల్లా సమా చార, పౌర సంబంధాల అధికారి (డిఐపిఆర్ఒ)గా డి.నాగార్జున్ శుక్ర వారం బాధ్యతలు స్వీక రించారు. అసిస్టెంట్ డైరెక్టర్ హోదాతో పశ్చిమగోదావరి జిల్లా డిఐపిఆర్‌ఒగా పనిచేసిన ఆయన డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతిపై కాకినాడ జిల్లా డిఐపిఆర్‌ఒగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న బి.పూర్ణచంద్రరావు నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఐపీఆర్వో డి.నాగార్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని జిల్లా ప్రజలకు చేరవేసేందుకు అదే విధంగా ప్రజల అభిప్రాయాలను, ఆకాం క్షలను ప్రభుత్వానికి సమాచార, పౌర సంబంధాల శాఖ ద్వారా తెలియ జేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. మీడియా సంస్థలు, ప్రతినిధులకు ప్రభుత్వ పరమైన సంక్షేమాలు సమగ్రంగా అందేలా కృషిచేస్తానన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాగార్జున్‌కు ఎఇఐఇ సి.బాబూరావు, డివిజనల్ పిఆర్ఒ పి.రవి, ఎపిపిఆర్ఒ కె.రవి, ఎవిఎస్ జి.ధర్మరాజు, ఎఐఇ పిఎస్ఆర్ఎన్ సిద్ధాంతి, జూనియర్ అసిస్టెంట్ ఎం.కృష్ణవేణి, టైపిస్ట్ జి.స్వరాజ్య కుమారి, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఉపాధి హామీ పరిరక్షణ కోసం 30న ధర్నా

ప్రజాశక్తి - పిఠాపురం

ఉపాధి హామీ పరిరక్షణ కోసం ఈనెల 30వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.సింహాచలం పిలుపునిచ్చారు, శుక్రవారం మండలంలోని విరవాడ , విరవ, మంగితుర్తి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను ఆయన కలిసి కరపత్రాలు పంపిణీ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తుంద న్నారు. అందులో భాగంగా మేట్ల వ్యవస్థను రద్దు చేయడం,ఉపాధి హామీ నిధులు గత కేంద్ర బడ్జెట్లో 90వేల కోట్ల కేటాయిస్తే ఈ సంవత్సరం బడ్జెట్ 60వేల కోట్లు కేటాయించారని 30 వేలకోట్లు కోత,సమ్మర్ అలవెన్స్ తీసివేయటం, బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయడం, పని వేళల్లో మార్పు, టెంట్లు, త్రాగునీరు ఏర్పాటు చేయక పోవడం,కేంద్ర బడ్జెట్లో 1లక్ష 20 వేలకోట్లు కేటాయించాలని, 200 రోజులు పని దినాలు కలిపించి రూ600 వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లు ఉన్నా యన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిక్షించుకోవడానికి అందరూ తరలిరావాలని కోరారు. ఎపివ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేడపాటి చంటి బాబు, రాగం సత్తిరాజు, టపా నాగేశ్వరరావు, టి.అబ్బాయి, బి. నూకరాజు, డెక్కల లాజర్ పాల్గొన్నారు.

పిఠాపురం మండలం ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సింహాచలం

కార్టూ'నిజం'

తాళ్లరేవు వేసవి వినోదంలో ఆటలాడుతున్న చిన్నారులు

ఆటపాటలతో వేసవి వినోదం

ప్రజాశక్తి - పెద్దాపురం

శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో శుక్రవారం పారా లీగల్ వాలంటీర్ బళ్లమూడి సూర్యనారాయణమూర్తి బాలలకు మానవ హక్కులపై, మోటార్ వెహికల్ చట్టం పై విద్యార్థులకు వివరించారు. సాగర్ మున్సిపల్ హై స్కూల్ డ్రాయింగ్ ఉపాధ్యాయిని బి పావని డ్రాయింగ్ లో మెలకువలు నేర్పించి, విద్యార్థులతో కథలు చదివించడం పాటలు పాడటం నేర్పించారు. కార్యక్రమంలో

వేళంగి విద్యార్థులకు ఫిజిక్స్‌పై వివరిస్తున్న శ్రీరామారావు, గుణేశ్వరరావు

గ్రంథాల యాధికారి పాలంకి నాగరాజు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజాసంఘాల కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ కార్యక్రమం మూడవరోజు జయప్రదంగా జరిగింది. ఈ కార్యక్రమాలలో బాలల హక్కులపై రమణ కుమార్ మాస్టర్, నైతిక విలువలపై పాలిక శ్రీనివాస్, 5 అంచెల పరిపాలన విధానంపై గుత్తుల మల్లేశ్వరరావు బోధించి బాల, బాలికలకు బ్లాస్ట్ ది బెలూన్ వంటి ఆటలు ఆడించారు. తణుకు రాంబాబు, పులుపకూర గోపాలకృష్ణ తదితరులు విద్యార్థిని విద్యార్థులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులకు ఉంగరాల వెంకటేశ్వరరావు, అత్తిలి బాబురావు, పి. ప్రకృతి కుమార్ మాస్టారు, వళ్లు రాజబాబు పిల్లలకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. వారందరికీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు కతజ్ఞతలు తెలిపారు. **కరప** మండలం వేళంగి శాఖా గ్రంథాలయంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామారావు , కె.గుణేశ్వరరావు వేసవి శిబిరంలో విద్యార్థిని విద్యార్థులకు ఫిజిక్స్ బోధించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ పాట్నీడి వెంకట రంగయ్య, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్ మండలం** మాధవపట్నం జమున నగర్ కాలనీ బాల మందిరం వ్యవస్థాపకులు అంగర కష్ణ శ్రీ శుక్రవారం వేట్లపాలెంలో రామకష్ణ సేవాసమితిలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో కథలు రాద్దాం అంశంపై శిక్షణ తరగతులు నిర్వహించి, విద్యార్థులతో కథలు రాయించారు. వేట్లపాలెం సేవా సమితి నిర్వాహకులు. విద్యార్థులు పాల్గొన్నారు. వేట్లపాలెం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పెద్దిరెడ్ల విమలాదేవి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనంపై శిక్షణ ఇచ్చారు.

పెద్దాపురం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

కథలో రాయడంపై వివరిస్తున్న కృష్ణ శ్రీ

ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కన్నబాబు, కోరమండల్ ప్రతినిధులు

కోరమాండల్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

కోరమాండల్ ఇంటర్నేషనల్ సేవలు అభినందనీయమని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. వాకలపూడి జడ్‌పి ఉన్నత పాఠశాలలో కోరమండల్ సంస్థ రూ.25 లక్షల సిఎస్‌అర్ నిధులతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం వాకలపూడి జ్యోతిబా పూలే కాలనీలో రూ.11లక్షల సిఎస్‌ఆర్ నిధులతో కోరమాండల్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆర్‌ఒ ప్లాంట్‌ని ఎంఎల్ఎ కన్నబాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ మన బడి, నాడు-నేడు పథకంలో నాలుగేళ్ల వ్యవధిలో దశల వారీగా పాఠశాలల్లో మౌలిక సదుపా యాలను ఏర్పాటు చేస్తు న్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరించి కార్పొరేట్‌కు దీటుగా అధునాతన వసతులతో ప్రభుత్వ బడులను తీర్చి దిద్దుతు న్నామన్నారు. ప్రజలకు సురక్షిత మంచినీరు అందించేందుకు కాకినాడ కోరమండల్ ఇంటర్ నేషనల్ ఆధ్వ ర్యంలో ఆర్‌ఒ వాటర్ ప్లాంట్ నిర్మించడం అభినందనీయమన్నారు. అవకా శాన్ని గ్రామ ప్రజలు వినియోగిం చుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోరమండల్ ప్రతి నిధులు, వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి గండేపల్లి

మల్లేపల్లిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. మురారి గ్రామానికి చెందిన దబ్బా రఘుపతమ్మ (63) మల్లేపల్లి గ్రామంలోని బంధువుల ఇంటికి వివాహ కార్యక్రమానికి వచ్చి మల్లేపల్లి హైవే రోడ్డు పక్కన అంబేద్కర్ బొమ్మ ఎదురుగా గురువారం మధ్యాహ్నం 3 గంటలకు రోడ్డు దాటుతుండగా అదే సమయంలో రాజమండ్రి వైపు నుండి జగ్గంపేట వైపు వెళుతున్న కార్ డ్రైవర్ కారుని వేగంగా వచ్చి ఢీకొట్టింది ఆమెకు బలమైన గాయాలు కాగా వైద్యం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. రఘుపతమ్మ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున దబ్బా రఘు పతమ్మ చనిపోయినట్లుగా వచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ వై. గణేష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మండలం చొల్లంగి వద్ద జాతీయ రహదారి 216 పై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. కోరంగి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు మట్లపాలెం గ్రామానికి చెందిన కోలా అప్పన్న భార్య తన కుమార్తెతో కలిసి కాకినాడ స్కూటర్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అప్పన్నతో పాటు భార్యకు, ఆటో డ్రైవర్ పాలెపు ధర్మారావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం నుంచి చిన్నారి సురక్షితంగా బయటపడింది. స్థానికులు 108లో కాకినాడ జిజిహెచ్ తరలించారు.

బాలిక మృతి కేసులో నిందితునికి రిమాండ్

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని అన్నవరప్పాడుకు చెందిన బాలిక మృతి కేసులో నిందితుడు ఆకుమర్తి సూర్యారావుకు 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ ఎం.సూర్యభగవాన్ తెలిపారు. నిందితుని శుక్రవారం అరెస్ట్ చేసి తణుకు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచామన్నారు.

యువకునిపై హత్యాయత్నం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక ఎటిఎం వద్ద గురువారం రాత్రి ఒక యువకునిపై హత్యాయత్నం జరిగిందని ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపారు. చొప్పెల్లకు చెందిన పలమర్తి వీర అంజికుమార్ గురువారం రాత్రి తన స్నేహితునితో కలిసి బడుగువానిలంక గోదావరి ఒడ్డున మద్యం సేవిస్తున్నారు. ఇంతలో మింగి సాయి, దొండపాటి తేజ, వంగ సాయి, మెర్ల కిరణ్ అటుగా వచ్చి వారిని దూషించారని వాగ్వివాదానికి దిగారు. దీంతో అంజికుమార్ తన కొందరు తన స్నేహితులతో కలిసి చెముడులంక ఎటిఎం వద్ద ఉన్న నిందితులకు వద్దకు వెళ్లారు. వారితో వాగ్వివాదానికి దిగారు. దీంతో వారు అంజికుమార్‌పై హత్యాయత్నం చేశారు. తీవ్రంగా గాయపడిన అంజిని స్నేహితులు ఆలమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుతాసుపత్రికి తరలించారు.

పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

మండపేట : పట్టణ పరిధిలోని 30 వార్డులో రూ.22 లక్షలతో చేపట్టిన ఇంటింటికీ మంచి నీటి పైపులైన్ల నిర్మాణ పనులను కౌన్సిలర్ ఎం.సత్యనారాయణ, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, వైసిపి పట్టణకన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాభివృద్ధి వైసిపి ప్రభుత్వంలోనే సాధ్యమని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ పతివాడ రాణి నేతృత్వంలో మండపేట పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జట్టి స్వప్న కుమార్, కాటా గోవిందు, గుడాల ఏసురత్నం, ఏడిద రవి పాల్గొన్నారు.

మహానాడును విజయవంతం చేయాలి

మండపేట : రాజమహేంద్రవరం రూరల్ వేమగిరి హైవే రోడ్డులో ఈ నెల 27, 28 తేదీల్లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మహానాడును కార్యకర్తలంతా విజయవంతం చెయ్యాలని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో స్థానిక నాయకులతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మండపేట : పేదరికమే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం ఏడిద గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తోట మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు వివరించారు. వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు, పలివెల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బిసిలను విస్మరించడం తగదు

కొత్తపేట : వైసిపి ప్రభుత్వం బిసిలను విస్మరించడం తగదని బిసి జెసి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టా వీరబాబు గౌడ్ హితవు పలికారు. రావులపాలెంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొవ్వూరు నియోజకవర్గంలో 80 వేలకు పైగా ఉన్న బిసి ఓటర్లను రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత ముఖ్యమంత్రి పాల్గొన్న వేదికపై బిసిల సంక్షేమం పట్ల మాట్లాడకపోవడం బాధాకరం అన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో బిసిల అభివృద్ధి, వారి సంక్షేమం పట్ల మంత్రికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లం అయ్యిదన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యాన 'గో టు విలేజ్'

ఆత్రేయపురం : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గోటు విలేజ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్మర వీర్రాఘవులు, మహాజన పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ సత్తిబాబు పిలుపునిచ్చారు శుక్రవారం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుభంధ సంఘాల సమావేశంలో గంధం యాకోబు అధ్యక్షతన మెర్లపాలెంలో నిర్వహించారు.

యానాం వార్తలు

252 మంది మత్స్యకారులకు పింఛన్ల మంజూరు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా మత్స్యశాఖకు సంబంధించి ప్రభుత్వం 1060 కొత్త పింఛన్లు మంజూరు చేస్తే వాటిలో యానానికి 252 మంజూరైనట్టు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు మత్స్యశాఖ మంత్రి లక్ష్మీనారాయణన్‌తో సమావేశమై చర్చించామన్నారు. సీఎం ఆదేశాలతో నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తూ విడుదల చేసిన జీవో పత్రాలను మల్లాడికి అందజేశారు. ఈ సందర్భంగా సిఎం రంగసామికి మల్లాడి కృతజ్ఞతలు తెలిపారు.

నివాళులర్పిస్తున్న యానాం నాయకులు

వినాయకరావు సేవలు..చిరస్మరణీయం

కాపు కళ్యాణ మండప స్థల దాత కీ.శే. పెద్దిరెడ్డి కృష్ణ వినాయకరావు సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ది యానాం తెలగా అభ్యుదయ సంఘం అధ్యక్షులు కాటంశెట్టి రామ్మూర్తి అన్నారు. వినాయకరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం యానాం బైపాస్‌లో ఉన్న శ్రీపెద్దిరెడ్డి కష్ణ వినాయకరావు కళ్యాణ మండపం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, నల్లా వెంకన్న, గాజుల శ్రీ బ్రహ్మానందం, హంసాని రామలక్ష్మణుడు, విల్లా చిన్ని,చెక్కల అరుణ్ కుమార్, కర్నీడి వేణుగోపాల్, గీదా గైడ్, సాధనాల బాబు, పడాల గోపాలం తదితరులు పాల్గొన్నారు.

రైల్వేగేటు వద్ద ఆగివున్న వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న రైల్వే పోలీసు అధికారులు

రైళ్లపై రాళ్లు రువ్వితే కఠిన చర్యలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వందేభారత్ సూపర్ ఎక్స్‌ప్రెస్ తదితర రైళ్లపై అకతాయితనంతో రాళ్లు విసిరి రైల్వే ఆస్తులకు నష్టం కలిగిస్తే అటువంటి వారిపై నాన్ బెయిల్‌బుల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాకినాడ రైల్వే సిఐ రామారావు వివరించారు. శుక్రవారం సామర్లకోట-కాకినాడ రోడ్డులో నార్త్ రైల్వే గేటు మూసివుండగా వేచివున్న ప్రయాణీకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సి ఐ రామారావు మాట్లాడుతూ రైళ్లపై రాళ్లు రువ్వడం వంటి పనులకు పాల్పడేవారిపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు పెట్టి విజయవాడ రైల్వే కోర్టుకు పంపిస్తామన్నారు. రైళ్ళలో ప్రయాణీకులను కూల్ డ్రింకులలో మత్తు పదార్థాలు, బిస్కెట్‌లు ఇచ్చి ప్రయాణీకులుగా నటించే వారిపై అప్రమత్తంగా ఉండాలని, అటువంటి వారి సమాచారం సమీప రైల్వే పోలీసులకు ఇవ్వాలని సిఐ చెప్పారు. సమాచారం ఇవ్వడం వల్ల నేరాలను అదుపు చేయుటకు అవకాశం ఉంటుందన్నారు. సదస్సులో సామర్లకోట రైల్వే ఎస్ఐ బొట్టా లోవరాజు, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మహానాడుకు మహిళలకు ఆహ్వానం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

టిడిపి మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని శుక్రవారం మల్లిశాలలో మహిళా సర్పంచ్‌గా నూకరత్నం గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి మహిళా సర్పంచ్ బొట్టు పెట్టి మరీ మహానాడుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి పైడిపాల సూరిబాబు, పార్టీ గ్రామ అధ్యక్షులు సియాదుల పెద్దకాపు, తోగరు ఏసు బాబు, కానపురెడ్డి శ్రీనివాస్, ఆవాల గణేష్, దుక్క చంటి, చందకరమేష్ పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు మరిడమ్మ తొలి గరగల ఉత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురంలో జూన్ 18 వ తేదీ నుండి ప్రారంభమయ్యే మరిడమ్మ అమ్మవారి జాతరలో భాగంగా ఈ నెల 27వ తేదీన అమ్మవారి తొలి గరగల ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ సిహెచ్ రామ్మోహన్‌రావు తెలిపారు. మరిడమ్మ అమ్మవారి జాతరకు సంబంధించి 27న ముహూర్తం రాట వేసి జాతర పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. సంప్రదాయ బద్ధంగా గరగల ఉత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రూరల్ మండలం పేరూరు, తాడిగుంట మెరక కమ్యూనిటీ హాల్లో స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల నకులరాజు, గోసంగి బంగార్రాజు, అంబేద్కర్ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏటా వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు సాధించే దిశగా తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయిలో పేద విద్యార్థులు ఆంగ్ల భాషపై అవగాహన లేక చదువులో వెనుకబడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాధనాల సత్యనారాయణ, గెడ్డం ప్రదీప్, ముత్తాబత్తుల వీర వెంకట సత్యనారాయణ, జల్లి శేఖర్, ముత్తాబత్తుల ఆనందరావు, నాగాబత్తుల భానోజీరావు, ముత్తాబత్తుల దశరథ్ కుమార్, ముత్తాబత్తుల శ్రీనివాస్, సత్యనారాయణ, జల్లి వెంకటేశ్వరరావు, ముత్తాబత్తుల పల్లయ్య పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువపై శిక్షణ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

జగనన్న పాల వెల్లువ కార్యక్రమంపై గ్రామస్థాయి సిబ్బందితో శుక్రవారం పరిషత్ కార్యాలయంలో శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఒ నాతి బుజ్జి మాట్లాడుతూ పాడి పశువుల మహిళా రైతులను నుంచి పాల ఉత్పత్తిదారులను గుర్తించేందుకు గ్రామ స్థాయిలో గ్రామ వాలంటీర్లు సర్వే చేయాలని తెలిపారు. ఏటా గ్రామంలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఏర్పాటు చేసి, గ్రామ సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా వివరాలు సేకరించాలని, సేకరించిన వివరాలు కలెక్టర్ కార్యాలయమునకు పంపాల్సి ఉంటుందని తెలిపారు.

ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఆలమూరు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను స్థానిక కమ్మ సంఘం, ఎన్నారైల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గొడవర్తి వెంకటనారాయణ, ఎన్నారై తెలుగు యువకులు చేకూరి శ్రీనివాస్, ఈదల సునీల్, బొబ్బా బాలాజీ సహకారంతో మండలంలోని పెదపళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి పేషెంట్లకు బియ్యం, కందిపప్పు, రాగిపిండి, గోధుమపిండి, గుడ్లు, ప్రోటీన్ పౌడర్, ఆయిల్ ప్యాకెట్, వేరుశనగుళ్ళు, బెల్లంతో కూడిన నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదల రాంబాబు, వంటిపల్లి సతీష్, నెక్కంటి ప్రసాద్, బొబ్బా రాంబాబు, చోడే రాజా, ఉప్పెర్ల పథ్వీ, వైట్ల అభి, శీని సంతోష్, చిలుకూరి భార్గవ్, వైద్యులు డాక్టర్ పి.భవాని శంకర్, డాక్టర్ ఆర్.సుదర్శన్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలు వింటున్న అధికారులు

ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందనకు 9 అర్జీలు

ప్రజాశక్తి - కాకినాడ

ఎస్‌సి, ఎస్‌టి ప్రజల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ స్పందన హాలులో జరిగిన ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందన కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ రెవెన్యూ అధికారి ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి డిఎస్ సునీత తదితరులు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులోగా పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ సేవలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పెన్షన్ తదితర అంశాలపై మొత్తం 9 అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీని పరిశీలించి, గడువులోపు పరిష్కరించాలని డిఆర్ఓ సుబ్బలక్ష్మి. అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలలను పోలీసులకు అప్పగించాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఎవరైనా తప్పిపోయిన బాలలు కనపడితే వారిని ఆదరించి తల్లి దండ్రులకు లేదా సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలని పట్నాయక్ పిలుపునిచ్చారు. సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ తప్పిపోయిన బాలల దినోత్సవం నిర్వహించారు. . పిల్లల మనోభావాలకు తల్లిదండ్రులు ప్రాధాన్యత ఇవ్వకపోతే వారు ఇంటి నుండి పారిపోయే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆడపిల్లలకు తెలుసున్న వారి నుండే లైంగిక వేధింపులు ఉన్నందున వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. తీర్థ యాత్రలలో బాలలు తప్పిపోవడం, భిక్షాటన లేదా వ్యభిచార కూపాలలో దింపడానికి గాను పిల్లలను ఎత్తుకుపోతున్నారన్నారు. అదేవిధంగా శ్రమ దోపిడీ, లైంగిక వేధింపులు, చదువు అబ్బకపోవడం, తల్లిదండ్రుల కొట్లాటలు, సవతి తల్లి పోరు వంటి విషయాలతో పిల్లలు ఇంటి నుండి పారిపోతున్నారన్నారు. పుట్టినప్పటి నుండి బాలలకు కొన్ని హక్కులు సంక్రమిస్తాయని, పిల్లలకు పౌష్టికాహారం అందించడం, వారు చక్కగా చదువుకునే దిశగా ప్రోత్సహించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

31న పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 31 తేదీ ఉదయం 11గంటలకు ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర శుక్రవారం తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సాధారణ సమావేశంలో అజెండాలోని 15 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. అనంతరం జరిగే కాంట్రాక్ట్ కమిటీ సమావేశంలో నాలుగు అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. మున్సిపల్ ఉద్యోగులు, కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

మహానాడు జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - పెద్దాపురం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

రాజమహేంద్రవరంలో ఈనెల 27న జరిగే మహానాడు లో గ్రామీణ స్థాయి నుండి కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు స్వగృహంలో జరిగిన తెలుగుదేశం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానాడు సందర్భంగా నిర్వహించే అన్ని కార్యక్రమాలను కార్యకర్తలకు వివరించారు. హాజరైన ప్రతి ఒక్కరి పేరు నమోదవుతుందని, హాజరుకాని ప్రతి నాయకుడికి నోటీసులు జారీ అవుతాయన్నారు. గతంలో జరిగిన మహానాడుకు భిన్నంగా రాజమండ్రిలో ఈ మహానాడు నిర్వహించబడుతుందన్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఈ మహానాడు మహాసభకు లక్షల మంది కార్యకర్తలు హాజరవుతారని, అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, అడబాల కుమారస్వామి, తోటకూర శ్రీనివాస్, కొత్తెం వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలో చేపడుతున్న భూ సర్వే వేగవంతం చేయాలని పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశమైన ఆయన రౌతులపూడి మండలం నుంచి 1500 మంది కౌలు రైతుల గుర్తింపునకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ సిబ్బందిని ఆయన ఆదేశించారు అలాగే విద్యార్థులకు సంబంధించిన ధ్రువీ కరణ పత్రాలను సకాలంలో మంజూరు చేయాలని అన్నారు కార్యక్రమంలో తహశీల్దార్ శివకుమార్ డిటి సత్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులపై గ్రామసభ

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని ములగపూడిలో కౌలు రైతుల గుర్తింపు కార్డులకు సంబంధించి వ్యవసాయ అధికారి ఈశ్వరరావు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతుల గుర్తింపు కార్డు ద్వారా ప్రభుత్వం నుంచి రైతు భరోసా, పంట నష్టపరిహారం వంటి పలు ఉపయోగాలు ఉన్నాయ న్నారు. కౌలుకు సాగు చేసే రైతులు గుర్తింపుకార్డులకు దరఖాస్తు చేసుకుని వీటిని సద్వినియోగించుకోవాలని కోరారు.

అచ్చెన్నాయుడు విమర్శలు హాస్యాస్పదం

ప్రజాశక్తి-రావులపాలెం

టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న అచ్చెన్నాయుడు వైసిపి విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని పలువురు వైసిపి నాయకులు అన్నారు. శుక్రవారం రావులపాలెంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ జెడ్‌పి ఫ్లోర్ లీడర్ సాకా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వైసిపిపై అచ్చెన్నాయుడు విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 86 శాతం పైగా శాసనసభ స్థానాలు కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత వైఎస్.జగన్‌దేనన్నారు. జెడ్‌పిటిసి కుడుపూడి శ్రీనివాసరావు వైసిపి ఆత్రేయపురం మండల కన్వీనర్ కనుమూరి శ్రీనురాజు, కొత్తపేట మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, ఆలమూరు మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, జెడ్‌పిటిసిలు బోనం సాయిబాబు, తోరాటి రాంబాబు సీతామహాలక్ష్మి, ఆలమూరు ఎంపిపి తోరాటి లచ్చన్న, ముసునూరి వెంకటేశ్వరరావు, పెంటపాటి వెంకన్న, దొండపాటి శ్రీను పాల్గొన్నారు.

రైతుల పక్షాన 'కోరమాండల్'

ప్రజాశక్తి - కాకినాడరూరల్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అమిరల్ అల్వి

కోరమాండల్ ఇంటర్నేషనల్ కర్మాగారంలో డిఎపి రసాయనిక కాంప్లెక్సివ్ ఎరువులను తయారు చేయడంలో కోరమండల్ అతిపెద్ద కర్మాగారమని సంస్థ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులు అమిర్ ఆల్వి. వైస్ ప్రెసిడెంట్, కార్పొరేటు రిలేషన్స్ ఇంటర్నేషనల్ హెడ్ కె.సత్యనారాయణలు తెలిపారు. స్థానిక వాకలపూడి వేదిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1983 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇఫ్కో సంస్థ సంయు క్తంగా గోదావరి ఎరువుల కర్మాగారాన్ని స్థాపించారు.1987లో కర్మాగారం మూడు లక్షల టన్నుల ఉత్పత్తితో ప్రారంభమయి నేటికి 34 నుంచి 40 లక్షల టన్నుల రసాయన ఎరువులను తయారు చేసే ఏకైక కర్మాగారం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ అని చెప్పారు. ప్రపంచంలో ఏ సంస్థ తయారు చేయని 28.28.0 అలాగే 14.35.14 కాంప్లెక్సివ్ ఎరువు లను కోరమండల్ కర్మాగారం మాత్రమే తయారు చేసి రైతులకు అందిస్తోందని తెలిపారు. తద్వారా రైతులు మంచి దిగుబడిని 60 ఏళ్లుగా సాధిస్తున్నారు. సంస్థ రైతులకు ఎరువులను సరఫరా చేయడమే కాకుండా ప్రయివేట్ డీలర్లు, కోపరేటివ్ సొసైటీల ద్వారా మన గ్రోమోర్ రిటైల్ సెంటర్లను స్థాపించి రిటయిల్ ధరలకు నాణ్యమైన ఎరువులను సకాలంలో అందిస్తున్నామన్నారు. ఎరువులు, పురుగులమందులను ఉపయోగించే విధానంపై కోరమండల్ సంస్థ సిబ్బంది ప్రతీ గ్రామానికి వెళ్లి రైతులకు అవగాహన కల్పిస్తార న్నారు. డ్రోన్ల ద్వారా పురుగుల మందులను, యూరియాని పిచికారి చేయించే ఏర్పాటు కృషి చేస్తున్నామన్నారు. ఎంఎల్ఎక కరుసాల కన్నబాబు ఆదేశాల మేరకు కాకినాడ పరిసర ప్రాంతాల్లో సిఎస్ఆర్ కింద తాగునీరు, స్కూల్ భవనాలు నిర్మాణం, విద్య, వైద్యం తదితర సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో యూనిటీ హెడ్ సిహెచ్ శ్రీనివాసరావు, సిఎస్ఆర్ హెడ్ జయదేవ్, పి.పద్మనాభం, రంగకుమార్, కార్పొరేట్ కమ్యూ నికేషన్ హెడ్ దినేష్, సంస్థ ప్రతినిధిలు వంశీ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

- స్టేట్ రిసోర్స్‌పర్సన్ చిరంజీవి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఆర్‌పి చిరంజీవి

2022 ఏప్రిల్ 2వ తేదీ నుండి 2023 మార్చి 31వ తేదీ వరకూ మండల పరిధిలో 18 గ్రామాల్లో జరిగిన సుమారు రూ.10.26 కోట్లు వ్యయంతో ఉపాధి హామీ పనులపై సామజీక తనిఖీ గ్రామాల వారీగా నిర్వహించనున్నట్లు ఉపాధిహామీ స్టేట్ రిసోర్స్‌పర్సన్ సిహెచ్ చిరంజీవి, సామర్లకోట ఎంపిడిఒ డి శ్రీలలితలు చెప్పారు. శుక్రవారం సామర్లకోట ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ డి శ్రీలలిత అధ్యక్షతన, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు సమక్షంలో 16వ విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2022 ఏప్రిల్1 నుండి 2023 మార్చి 31 వరకు ఉపాధి హామీ పథకంలో జరిగిన అన్ని పనులకు సామాజిక తనిఖీ నిర్వహిస్తారన్నారు. 18 గ్రామపంచాయతీలు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కు డిఆర్‌పిలు ఆరుగురిని పరిచయం చేశారు. ఒక్కొక్కరు మూడు రోజులు చొప్పున గ్రామంలో సందర్శించి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి గ్రామసభ నిర్వహి స్తామని తెలిపారు. మొత్తం 10 కోట్ల 26 లక్షలు వ్యయంతో కూలీలకు చెల్లించింది రూ.7 కోట్ల 38 లక్షలు. మిగిలిన రెండు కోట్ల 88 లక్షలు మెటీరియల్ కాంపోనెంట్‌గా చెల్లించినట్లు చెప్పారు. సమావేశంలో ఎంపిపి బొబ్బఆనరడ సత్తిబాబు, ఉపాధిహామీ ఎపిఒ ప్రభాకరరావు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

సేవల్లో మహిళల ముందంజ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

సమాజానికి నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కోరమండల్ మహిళా క్లబ్ సేవలు అభినందనీయమని కోరమండల్ ఫెర్టిలైజర్స్ ముఖ్య అధికారి సిహెచ్. శ్రీనివాసరావు అన్నారు. రమణయ్యపేట కూరగాయల మార్కెట్ వద్ద గత 36 రోజులుగా కోరమండల్ మహిళా క్లబ్ నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్ర కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించి బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. మహిళా క్లబ్ అధ్యక్షురాలయిన సిహెచ్. వెంకట దుర్గావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మల్లీశ్వరి, శ్రీదేవి, మోహిని, సజన, విజయలక్ష్మి, అంజుమ్ తదితర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **Budithi Rakesh,** S/o. Gopala Krishna (Old Name as per mentioned in Old Pass Port **J2330447 & Pan CSGPB 0832H)** hereby state that my actual & Correct Name is **BHUDITHI RAKESH (New Name** as per Mentioned in SSC Certificate, TC, Aadhar, Intermediate 1st Year Certificate)

CHANGE OF NAME

I, TAHERA BEGUM (Before Marriage), D/o. Maheboob Ali Baig, D.No. 5-5-31/2, Ibrahim Veedhi, Ramakrishna Rao Peta, Kakinada, Kakinada District-533001. After Marriage My Name is Changed to **MOHAMMED GOUSIA BEGUM.** So, Both Names are **(i.e. TAHERA BEGUM AND MOHAMMED GOUSIA BEGUM)** Belongs to Me. This is for All Records.

ఇంటి స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

మోరా వెంకట మహేష్, తండ్రి: రామలింగేశ్వరరావు, అను నేను నా ఇంటి స్థలం డాక్యుమెంటు నెం. 1199/2010, నేను ది.05-05-2023వ తేదీన దేవరపల్లి యూనియన్ బ్యాంక్ నుండి యాదవోలు వచ్చుచుండగా మార్గ మధ్యములో పడిపోయినవి. ఎంత వెదికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రసుకు తెలియజేయగలరు.

మోరా వెంకట మహేష్
తండ్రి: రామలింగేశ్వరరావు,
డో.నెం. 3-380, దేవాంగుల రామాలయం వద్ద,
యాదవోలు గ్రామం, దేవరపల్లి మండలం,
తూ॥గో॥జిల్లా. సెల్: 81061 27967

దస్తావేజులు పోయినవి

తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, అచ్చన్నపాలెం గ్రామానికి చెందిన కసుకుర్తి శ్యామలాదేవి, భర్త: నాగేశ్వరరావు అను నాకు పడమట చోడవరం గ్రామ రెవెన్యూ కు చెందిన సర్వే నెంబర్ 10/2 లో, య.2-20, సెంట్లు భూమి యొక్క నెం.265 గల దస్తావేజు, ది.2023-05-12వ, తేదీన అచ్చన్నపాలెం గ్రామం నుండి నల్లజర్ల ఫోటో స్టాట్ నిమిత్తం మోటార్ సైకిల్ పై వెళుతూ ఉండగా దస్తావేజు కలిగిన కవరు మార్గమధ్యంలో పడిపోయినది దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కసుకుర్తి శ్యామలాదేవి
భర్త: నాగేశ్వరరావు, డో.నెం.1-89/2,
అచ్చన్నపాలెం, నల్లజర్ల మండలం,
తూ॥గో॥జిల్లా, పిన్: 534111.
సెల్: 93918 44155

ప్రకటన

యిందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియచేయునది ఏమనగా తూర్పు గోదావరి జిల్లా, కోరుకొండ మండలం, పిడింగొయ్యి సబ్-రిజిస్ట్రారు వారి పరిధిలో చేరిన గాడాల గ్రామ పంచాయితీకి చెందిన గాడాల గ్రామంలోని **ఎ) ఆర్.యస్.నెం.67/1 రు లోని య. 0-53 ట్లు, బి) ఆర్.యస్.నెం.501/5 రు లోని య. 1-74 ట్లు, సి) ఆర్.యస్.నెం.504/2 రు లోని య. 0-69 ట్లు, డి) ఆర్.యస్.నెం.505/1 రు లోని య. 0-46 ట్లు, ఇ) ఆర్.యస్.నెం.505/4 రు లోని య. 0-54 ట్లు మొత్తము భూమి య.3-96 ట్లు** తూర్పు గోదావరి జిల్లా, కోరుకొండ మండలం, గాడాల గ్రామ కాపురస్తులు ములికి ఏడుకొండలు గారి భార్య ములికి సత్యవతి గారికి వీలునామా ద్వారా వారియొక్క స్వయాన మామగారు అయిన ములికి తాతయ్య గారి నుండి వీలునామా ద్వారా సంక్రమించినది. గత ఎన్నో ఏండ్లగా వారి పూర్వికుల తదనంతరము ములికి సత్యవతి గారి స్వాధీన సాగులో ఉన్నది. పైన తెలిపిన రెవెన్యూ సర్వే భూములకు వారు అన్ని రకములైన పూర్తి హక్కులను కలిగి యున్నారు. పైన తెలిపినటువంటి షెడ్యూలు లోని భూములను ఎవరైనా అమ్మినా, కొనిన ఎడల చెల్లుబాటు కాదు అనియు మరియు వారిపై సివిల్ మరియు క్రిమినల్ చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని యిందుమూలముగా హెచ్చరించడమైనది.

పైన తెలిపినటువంటి షెడ్యూలులోని సర్వే భూములకు సరిహద్దులు

ఎ-షెడ్యూలు: ఆర్.యస్.నెం.67/1 రు లోని య. 0-53 ట్లు కు తూర్పు-కోసూరి వెంకట సుబ్బారావు మరియు పరిమి లక్ష్మి గార్ల వ్యవసాయ భూమి, దక్షిణం-తోరం పద్మావతి గారి వ్యవసాయ భూమి, పడమర-బైన వెంకటేశ్వరరావు గారి వ్యవసాయ భూమి, ఉత్తరం-పుంత రోడ్డు.

బి-షెడ్యూలు: ఆర్.యస్.నెం.501/5 రు లోని య.1-74 ట్లు కు తూర్పు-శనివారపు వెంకట లక్ష్మి గారి వ్యవసాయ భూమి, దక్షిణం-పడాల సత్యనారాయణ గారి వ్యవసాయ భూమి, పడమర-సద్గురు వారి తాలూకు వ్యవసాయ భూమి, ఉత్తరం-పడాల సత్యనారాయణ గారి వ్యవసాయ భూమి.

సి-షెడ్యూలు: ఆర్.యస్.నెం.504/2 రు లోని య. 0-69 ట్లు కు తూర్పు-మట్టు సూర్యవతి, మట్టు సూరిబాబు మరియు అడ్డాల ధనలక్ష్మి గార్ల వ్యవసాయ భూమి, దక్షిణం-పుంత రోడ్డు, పడమర గంగుల సత్యవతి మరియు అడ్డాల వెంకట కృష్ణ గార్ల తాలూకు వ్యవసాయ భూమి, ఉత్తరం-మద్దిపాటి పండలయ్య గారి వ్యవసాయ భూమి.

డి-షెడ్యూలు: ఆర్.యస్.నెం.505/1 రు లోని య. 0-46 ట్లుకు తూర్పు-మట్టు వెంకయ్యమ్మ గారి మరియు పడాల నాగమణి గార్ల వ్యవసాయ భూమి, దక్షిణం-అడ్డాల వెంకట కృష్ణ గార్ల వ్యవసాయ భూమి, పడమర-మద్దిపాటి కొండయ్య గారి తాలూకు వ్యవసాయ భూమి, ఉత్తరం-లంక సత్యవతి మరియు లంక వెంకట లక్ష్మి గార్ల వ్యవసాయ భూమి.

ఇ-షెడ్యూలు: ఆర్.యస్.నెం.505/4 రు లోని య. 0-54 ట్లుకు తూర్పు-పడాల వీరభద్రరావు గారి వ్యవసాయ భూమి, దక్షిణం-మద్దిపాటి కొండయ్య గారి వ్యవసాయ భూమి, పడమర-అడ్డాల వెంకట కృష్ణయ్య గారి తాలూకు వ్యవసాయ భూమి, ఉత్తరం-పడాల నాగమణి మరియు మట్టు వెంకయ్యమ్మ గార్ల వ్యవసాయ భూమి. *తేది:27-5-23*

Y.SATYANARAYANA, Advocate, D.No.12-2-27, Seshayyametta, Rajamahendravaram. Cell:88853 50367

In The Court Of The Deputy Registrar of Chits /Arbitratior At Kakinada
A.A.C.F.No. 45 of 2021
Present : Smt. P.Rama Lakshmi Patnaik
Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly Known as Margadarsi Chit Fund Ltd) Amalapuram Branch, Represented by its Foreman /Branch Manager.
...Disputant
AND
P.Veera Babu and Others
Opponent-4: Saladi Manikanta, S/o. S.Satyanarayana Murthy, Hindu, 25 Years, System, Engineer, Tata Consultancy Services, Synergy Park, Opp. IIIT Complex, Gachibowli, Hyderabad-500032. Plot No. 46 & 47, S.S.Vasanth Nagar Colony, Kukatpally, Hyderabad-500072. R/o. 1-81/2, Brahmapuri, K.Gangavaram Mandal, Masakapalli, E.G.Dist.

పై నెంబరు డిస్ప్యూట్‌లో కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.2,79,717/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. 4వ అపోనెంట్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది.07-06-2023 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున పై నెంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్నఎడల ఆరోజు అనగా **ది.07-06-2023వ తేదీన ఉదయం గం॥ 11:00 ని॥లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

Amalapuram, 23-05-2023.
BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
Dy.REGISTRAR OF CHITS
Kakinada.

In The Court Of The Deputy Registrar of Chits /Arbitratior At Kakinada
A.A.C.F.No. 109 of 2021
Present : Smt. P.Rama Lakshmi Patnaik
Between:
M/s. Margadarsi Chit Fund Private Limited (Formerly Known as Margadarsi Chit Fund Ltd) Amalapuram Branch, Represented by its Foreman /Branch Manager.
...Disputant
AND
Smt. Ch.T.N.Tejaswini and Others
Opponent-1: Chollangi Tulasi Naga Tejaswini, W/o. K.Mohan Niranjan, Hindu, 30 Years, Online Business, F.No.1003, Tower-13, Prajay Mega Polis, K.P.H.B., Phase-9, Kukatpalli, Hyderabad-500072, R/o. Opp. Kapula Kalyana Mandapam, Ravulapalem (PO & Mandal), Dr.B.R.A.Konaseema District.
Opponent-2: Koppisetti Mohan Niranjan, S/o. K.Ganga Saibaba, Hindu, 37 Years, Online Business, F.No.1003, Tower-13, Prajay Mega Polis, K.P.H.B., Phase-9, Kukatpalli, Hyderabad-500072, R/o. Opp. Kapula Kalyana Mandapam, Ravulapalem (PO & Mandal), Dr.B.R.A.Konaseema District.

పై నెంబరు డిస్ప్యూట్‌లో కంపెనీ వారికి రావలసిన బాకీ రూ.10,62,988/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. 4వ అపోనెంట్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది.07-06-2023 తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున పై నెంబరు డిస్ప్యూట్‌లో ఆక్షేపణలు ఉన్నఎడల ఆరోజు అనగా **ది.07-06-2023వ తేదీన ఉదయం గం॥ 11:00 ని॥లకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

Amalapuram, 23-05-2023.
BY ORDER OF DEPUTY REGISTRAR OF CHITS
Dy.REGISTRAR OF CHITS
Kakinada.

ప్రజాశక్తి

తెలుగుదేశం మహానాడు

ఎన్టీఆర్ శతజయంతి వేడుకల ప్రత్యేక అనుబంధం

తూర్పుగోదావరి జిల్లా

27 మే 2023

Advt.feature

◆ వేమగిరిలో తెలుగుదేశం మహానాడు ప్రారంభం

◆ రాష్ట్ర వ్యాప్తంగా కదిలొచ్చిన టిడిపి శ్రేణులు

గోదారి ఒడిలో..

పసుపు పండుగ

వేమగిరిలో పచ్చని తోరణాలతో నిండిన మహానాడు ప్రాంగణం

గోదారి ఒడి పసుపు పండుగకు వేదికైంది. పచ్చని జెండాలు, తోరణాలతో తీరం పసుపు రంగును పులుపుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా కదలొచ్చిన నాయకులు, కార్యకర్తలతో 'మహా' సంద్రాన్ని తలపించింది. రాబోయే ఎన్నికకు శంఖారావం పూరించేందుకు పసుపు దళం సన్నద్ధమైంది. తూర్పుగోదావరి జిల్లా వేమగిరిలో తెలుగుదేశం మహానాడు ఘనంగా ప్రారంభమైంది. ఆ పార్టీ అతిరథుల రాకతో సభా ప్రాంగణం పులకరించింది.

నిబంధనలు లేని ఇసుక తవ్వకాలు

బండారు సత్యానందరావు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు

గోదావరి పరివాహక ప్రాంతంలో విచ్చలవిడిగా జరుగుతున్న ఇసుక తవ్వకాలు కారణంగానే పెద్దపెద్ద గోతులుతో ఊబులు ఏర్పడటం, యువకులు స్నానాలకు దిగడంతో అందులో కూరుకుపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇసుక సరఫరా బాధ్యతను ఒక ప్రైవేట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. అయితే నిబంధనలను అమలు చేయడం మరచింది. అందుకే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గ పరిధిలో నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. నదిలో ఎక్కడికక్కడ భారీ యంత్రాలతో తవ్వకాలు చేపడుతున్నారు. ఈ ప్రాంతాల్లో వేసవి పిక్నిక్‌లు, పార్టీలు పేరిట కొందరు యువకులు విహారయాత్రలకు వచ్చి జలకాలాడానికి గోదావరిలో దిగి గల్లంతవుతున్న సంఘటనలు కోకొల్లలు. ఇసుక తవ్వకాలు జరుపుతున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు సైతం లేవు. లోతు తెలియక స్నానాలకు దిగుతుండడంతో మృత్యువు కబలిస్తుంది. ఇసుక మాఫియా ఆగడాల కారణంగా ఏర్పడుతున్న ఈ పరిస్థితులను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణం. ప్రభుత్వం, అధికారులు ఇకముందు అయినా ఇసుక తవ్వకాలను క్రమబద్ధీకరించాలి. గోదావరి తీర ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఇటీవల మండలంలోని జొన్నాడ తీరంలో కొత్తపేటకు చెందిన గెద్దాడ కిరణ్ కుమార్(22), అయినవిల్లి మండలం పెద్దపాలెంకు చెందిన మోటూరి త్రిలోక్(18)లను గోదావరిలో ప్రాణాలు పోగొట్టుకున్నారు. అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యమే వీరి మరణాలకు కారణం.

సామాన్యులకు న్యాయం ఏదీ..?

ఈదల సత్తిబాబు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి

వైసిపి ప్రభుత్వ హయాంలో సామాన్యులకు న్యాయం జరుగట్లేదు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి సోదరుడు వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు టీవీ సీరియల్‌లా సాగుతోంది. కేసులో దోషులు రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తూ నేరస్తులకు కొమ్ముకాస్తుంది. శాంతిభద్రతల సమస్య సృష్టిస్తోంది. పాలించే అర్హత వైసిపి ప్రభుత్వానికి లేదు. ఇప్పటికే జగన్ పాలనపై ప్రజలు పూర్తి ఆగ్రహంతో ఉన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపిని ప్రజలే ఓడిస్తారు. ఈనెల 27, 28తేదీల్లో రాజమండ్రిలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడును విజయవంతం చేయాలి. మండలం నుంచి పార్టీ ప్రతినిధులు అందరూ హాజరవుతున్నారు. 28న జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలి. మహానాడుకు సంబంధించి ఏర్పాట్లుపై పార్టీ నేతలతో ముందుగానే సమీక్షించి సన్నద్ధమయ్యాం. టిడిపి సీనియర్లు సిద్దిరెడ్డి పెద్దకాపు, రామానుజుల శేషగిరిరావు, వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు, తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి బాబి తదితర నాయకుల సహకారంతో మహానాడుకు తరలివచ్చాం.

మండలలోని టిడిపి నాయకులతో మెర్ల గోపాలస్వామి

అప్రకటిత విద్యుత్ కోతలతో సతమతం

మెర్ల గోపాలస్వామి, టిడిపి ఆలమూరు మండల అధ్యక్షులు

ప్రజాశక్తి - ఆలమూరు

24 గంటలూ నిరంతర విద్యుత్ అందిస్తామని ప్రభుత్వ ఒక పక్క చెబుతూనే మరో పక్క అప్రకటిత విద్యుత్ కోతలను పెడుతోంది. వేళా పాళా లేకుండా కరెంటు తీసివేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతాంగం అవసరాలు, వేసవిని దృష్టిలో పెట్టుకుని పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరాను అందించాలి. ప్రభుత్వ పత్రికగా చలామణిలో ఉన్న దినపత్రికలో వచ్చిన 'కోతల్లేని కరెంట్' కథనం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఒకపక్క మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు వేసవి తాపాన్ని తట్టుకోలేక, కరెంటు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇవేమి సదరు పేపరు దృష్టికి రాకపోవడం శోచనీయం. ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం దారుణం. లంకల్లో రైతులు అప్రకటిత కరెంటు కోతల వల్ల పంటలకు నీరు అందించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఇబ్బందులపై పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మీడియా ముందుకు వచ్చారు. ఆయన వెంట టిడిపి నేతలు నాగిరెడ్డి వెంకటరత్నం, ఆకుల రామకీష్ణ, నైనాల శ్రీరామచంద్రమూర్తి, సఖుమల్ల రాముడు, ఆకుల అన్నవరం, జాంపోలు వెంకట్రావు, బల్ల హరి, కొత్తపల్లి రాంబాబు, గుండుమల్ల రామారావు, షేక్ సుభాన్ సాహెబ్ ఉన్నారు.

సంక్షేమం అభివృద్ధి టిడిపికే సాధ్యం

రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలన్నా టిడిపికి సాధ్యమని ప్రజలు కోరుకుంటున్నారని మామిడి కుదురు మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ అన్నారు. భావితరాల భవిష్యత్తు కు మళ్లీ మీరే రావాలని ప్రజల అనూహ్య స్పందన వెల్లడిస్తుందన్న అన్ని రంగాల వ్యవస్థలను కాపాడుకునేందుకు మహానాడు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

- మొల్లేటి శ్రీనివాస్(ఎంఎస్), టిడిపి మండల అధ్యక్షులు, మామిడికుదురు

తెలుగుదేశం పిలుస్తోంది రా...

నిర్వీర్యమైన అన్ని వ్యవస్థలను పునరుద్ధరించేందుకు తెలుగుదేశం పిలుస్తోంది రా..! తరలి రావాలని మహానాడును విజయవంతం చేయాలి. భావితరాలకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అంది పుచ్చుకునేందుకు మళ్లీ మీరే రావాలని ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి రుజువు చేసింది.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం కానుంది.

- పెంద్ర రమేష్, రాష్ట్ర ఎంబీసీ కన్వీనర్, విలస, అయినవిల్లి మండలం

టిడిపిని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధం

లోహిత్ శిష్ఠా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమ విభాగం కో-ఆర్డినేటర్

వైసిపి ప్రభుత్వంలో దగా పడ్డ ప్రజలు నేడు టిడిపిని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను

మెరుగుపరచడం కోసం, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడం కోసం, ప్రపంచ స్థాయి రాజధాని అమరావతి నిర్మాణం కోసం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక ప్రగతి సాధించడం టిడిపిని గెలుపించుకోవడం అనివార్యం. ఇది ఇప్పటికే రాష్ట్ర ప్రజలు గుర్తించారు. రానున్న ఎన్నికల్లో అధికార వైసిపికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. ఊబిలో కూరుకు పోతున్న రైతన్నలకు, అబద్ధపు హామీలను నమ్మి దగాపడ్డ ప్రభుత్వ ఉద్యోగులకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుంది. రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోనిప్రాంతాల అభివద్ధికి కృషి చేస్తాను. రాబోయే టిడిపి ప్రభుత్వంలో స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి, యువత ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పాటుపడతాను. దీని కోసం ప్రజల మద్దతు కోరుతున్నాను. ప్రస్తుత రాజకీయ పరిస్థితులతో పాటు రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని పలు కీలక అంశాలపై ఇప్పటికే నారా లోకేష్‌తో చర్చించాము. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అబద్ధపు హామీలతో బ్రాహ్మణులను వైసిపి సర్కారు మోసం చేసింది. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసింది. చంద్రబాబు అధ్యక్షతన టిడిపిని అధికారంలోకి తీసుకురావడం ద్వారా మాత్రమే మేలు జరుగుతుందని రాష్ట్రంలోని బ్రాహ్మణులు అందరూ భావిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పేందుకు, నిర్వీర్యమైన బ్రాహ్మణ కార్పొరేషన్ మనుగడను కాపాడుకోవడానికి టిడిపిని గలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు.

రాజకీయ సమాజంలో కొత్త వర్గాలకు ప్రాతినిధ్యం

రాజకీయ సమాజంలో కొత్త వర్గాలకు మొట్టమొదటిగా ప్రాతినిధ్యం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రశంసనీయమని నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు అప్పారి మహేష్ రావు అన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. మండల వ్యవస్థ ద్వారా అనేక అంచల ప్రజాస్వామిక రాజకీయాలకు అవకాశం ఇచ్చిన టిడిపి విజయం సాధించిందన్నారు. బస్టు పట్టిన సమాజ ప్రక్షాళన కోసం నిర్వహిస్తున్న మహానాడుకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

- అప్పారి మహేష్ రావు, ఐటిడిపి అధ్యక్షులు,
పి.గన్నవరం నియోజకవర్గం, అయినవిల్లి మండలం

ఆస్తి పన్ను పెంపుతో ప్రజలపై మరింత భారం

డాక్టర్ గోరకపూడి చిన్నయ్యదొర, సీనియర్ టిడిపి నాయకులు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

వైసిపి ప్రభుత్వం మున్సిపాలిటీ పరిపాలనను గాలికి వదిలేసిందని టిడిపి సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కౌన్సిలర్ ఛాంబర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికంగా మున్సిపాలిటీలను వైసిపి గెల్చుకున్నప్పటికీ ఆశించిన రీతిలో పట్టణ ప్రజలకు మున్సిపల్ పాలనను అందించడంలో విఫలమయ్యారన్నారు. ఆస్తి పన్ను భారం మార్కెట్ వ్యాల్యూతో ముడిపెట్టి ఏటేటా ప్రజలపై భారం పెంచిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇదే రేటు కొనసాగితే కొన్నేళ్లకు ఆస్తి విలువకు సమానంగా ఆస్తిపన్ను పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. పట్టణాల్లో ప్రధానమైన తాగునీరు సమస్యను పట్టించుకోవడంలేదన్నారు. పారిశుధ్యం నిర్వహణ, వీధిలైట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందన్నారు. అభివృద్ధి పనుల జాడ ఎక్కడా కానరావడం లేదని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి గట్టిగా బుద్ధి చెప్పడానికి పట్టణ ఓటర్లు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సామర్లకోట పెద్దాపురం మున్సిపాలిటీల్లో టిడిపి ప్రభుత్వం హయాంలో అప్పటి ఉపముఖ్యమంత్రి ప్రస్తుత పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప చేపట్టిన అభివృద్ధి పనులు మినహా ఇప్పటివరకు సరైన అభివృద్ధే లేదన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక...ఎన్టీఆర్

ఎన్టీఆర్ శత జయంత్యుత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

వెండితెరపై అందాల రాముడైనా ... కొంటె కృష్ణుడైనా ..ఏడుకొండల వాడైనా.. ప్రాణాలర్పించే మేజర్ అయినా... ఇలా ఏ పాత్రయినా ఆయన చేస్తేనే ఆ పాత్రకు నిండుదనం వస్తుంది. కేవలం సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లోనూ అతి తక్కువ సమయంలోనే సంచలనం సృష్టించిన మహానాయకుడు ఆయన. 13 ఏళ్ల రాజకీయ జీవితంలో మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన మహా నేత. నటుడిగానే కాకుండా..దర్శకుడిగా..నిర్మాతగా స్టూడియో అధినేతగా...రాజకీయ వేత్తగా....ముఖ్యమంత్రిగా ఎవరికి సాధ్యం కాని రికార్డులను సృష్టించిన బహుముఖ ప్రజ్ఞశాలి. తెలుగు ప్రజలందరి చేత అన్నా అని పిలిపించుకున్న మహానటుడు నందమూరి తారక రామారావు. తెలుగు ప్రజలు ముద్దుగా పిలుచుకునే మన తారక రాముడు ఎన్టీఆర్..

సినీ ప్రస్థానం ఇలా...

నాటకాలతో అప్పటికే మంచి నటుడిగా గుర్తింపు పొందారు రామారావు. అతనిలోని నటుడ్ని గుర్తించిన ప్రముఖ దర్శక నిర్మాత బి.ఏ.సుబ్బారావు 'పల్లెటూరిపిల్ల' చిత్రంలో అవకాశం ఇచ్చారు. ఆ సినిమా ఆలస్యం కావడంతో ఎల్వీ ప్రసాద్ డైరెక్షన్ లో 'మనదేశం' సినిమా లో అవకాశం రావడంతో దానిలో నటించారు. అలా.. ఎన్టీఆర్ నటించిన తొలిచిత్రం 'మనదేశం' అయింది

1949లో వచ్చిన ఆ మూవీలో ఒక పోలీస్ ఇన్స్ స్పెక్టర్ పాత్ర పోషించారు. ఆ తర్వాత 1950లో పల్లెటూరి పిల్ల విడుదలైంది.

అదే ఏడాది విజయా ప్రొడక్షన్ సంస్థ ఎన్టీఆర్, జానకి హీరోహీరోయిన్లుగా ఎల్వీ ప్రసాద్ దర్శకత్వంలో 'షావుకారు' నిర్మించారు. ఎన్టీఆర్ తొలి ఇరవై ఏళ్లలోనే 200 సినిమాలు చేసారు. యేడాదికి సగటున 10 చిత్రాలు ఆయనవి విడుదలయ్యేవి.

విజయా సంస్థ తో కుదిరిన ఒప్పందంతో ఎన్టీఆర్ ఆ బ్యానర్ కు ఆస్థాన నటుడయ్యారు. 1951లో కె.వి.రెడ్డి డైరెక్షన్ లో విజయా వారు నిర్మించిన 'పాతాళ భైరవి' నటుడిగా ఎన్టీఆర్‌కు తిరుగులేని స్టార్ డమ్ తీసుకొచ్చింది.

1956లో విడుదలైన 'మాయాబజార్'లో తొలిసారి శ్రీకష్ణుడిగా నటించి మెప్పించారు. పౌరాణిక పాత్రలకు ఈ చిత్రంతోనే నాంది పలికారు. వెండితెరపై కష్ణుడంటే రామారావే అనేంతగా బలమైన ముద్ర వేసారు. ఈ తరువాత ఎన్టీఆర్ కష్ణుడిగా 18 చిత్రాల్లో కనిపించి మురిపించారు. అంతర్నాటకాల్లో కలిపి మొత్తంగా 30కి పైగా చిత్రాల్లో శ్రీకష్ణ పాత్రలో కనిపించారు.

రామారావు తొలిసారిగా రాముని గెటప్‌లో 'చరణదాసి' అనే సాంఘిక చిత్రంలో కనిపించారు. రామారావు శ్రీరాముని గెటప్‌లో పూర్తి స్థాయిలో కనిపించింది మాత్రం తెలుగు సినిమాలో కాదు... తమిళంలో తీసిన 'సంపూర్ణరామాయణం'లో. ఆ తర్వాత 1963లో విడుదలైన 'లవకుశ' సినిమా.. రాముడిగా ఎన్టీఆర్‌కు ఎనలేని కీర్తిప్రతిష్టలను సంపాదించి పెట్టింది. ఆ తర్వాత 'రామాంజనేయ యుద్ధం', 'శ్రీరామ పట్టాభిషేకం' వంటి సినిమాల్లో మర్యాద పురుషోత్తముడి పాత్రలో మెప్పించడం విశేషం.

959లో ఎవియమ్ వారు నిర్మించిన 'భూకైలాస్' చిత్రంలో రావణబ్రహ్మ పాత్రకు జీవం పోసారు రామారావు. ఆ తర్వాత తన సొంత బ్యానర్ ఎన్ఎటి పై నిర్మించిన 'సీతారామ కళ్యాణం' చిత్రానికి తొలిసారి దర్శకత్వం వహించారు. అందులో రావణుడిగా నటించి మెప్పించారు.

తెలుగులో ఇలాంటి రేర్ రికార్డు ఎవరికీ లేదు. అంతేకాదు ఆయన సినిమాలు మళ్లీ రిలీజైతే.. మళ్లీ మొత్తం పెట్టుబడి తిరిగి రాబట్టగలగడం ఎన్టీఆర్‌కే సాధ్యమైంది.నటించిన 302చిత్రాల్లో 275 చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయి. అందులో 23కు పైగా చిత్రాలు యేడాది పైగా నడిచాయి.

పౌరాణికాలే కాదు జానపద సినిమా హీరోగా ఎన్టీఆర్ తిరుగులేని మాస్ ఇమేజ్ సంపాదించుకున్నారు. ఈయన నటించిన 94 చిత్రాలు 300 రోజులు పూర్తి చేసుకున్నాయి. 185 సినిమాలు 175 రోజుల సిల్వర్ జూబ్లీ పూర్తి చేసుకోవడం మరే నటుడికి సాధ్యం కాకపోవచ్చు

హీరోగా ఎన్టీఆర్ నటించిన చివరి చిత్రం 'మేజర్ చంద్రకాంత్'. కానీ అంతకు ముందు ఈయన యాక్ట్ చేసిన 'శ్రీనాథ కవిసార్వభౌముడు' సినిమా ఆలస్యంగా విడుదలైంది. ఈ రకంగా నటించిన ఆఖరి చిత్రం అయినా.. నటుడిగా థియేటర్స్‌లో విడుదలైన చివరి చిత్రం 'శ్రీనాథ కవిసార్వభౌముడు' మూవీ కావడం విశేషం.

యన్టీఆర్ తన 44 ఏళ్ళ సినీ జీవితంలో 18 చారిత్రకాలు, 55 జానపద, 186 సాంఘిక మరియు, 48 పౌరాణిక చిత్రాలు చేసి తెలుగు తెర పై చెరగని ముద్ర వేసారు. అంతేకాదు హిందీలో 'నయా ఆద్మీ' 'చండీరాణి' అనే రెండు సినిమాలతో పాటు తమిళంలో పలు చిత్రాల్లో నటించారు. తండ్రి నందమూరి తారక రామారావుతో తనయుడు నందమూరి బాలకష్ణ కాంబినేషన్‌లో 12 చిత్రాలు వచ్చాయి. అందులో ఎక్కువ శాతం సక్సెస్ సాధించాయి. అంతేకాదు ప్రపంచ సినీ చరిత్రలో ఓ తండ్రీ కొడుకులు హీరోలుగా ముఖ్యపాత్రల్లో ఇన్ని సినిమాల్లో నటించిన వాళ్లు ఎవరు లేరు. ఇది ఒక రికార్డు. ఎన్టీఆర సినీ, రాజకీయ జీవితంపై ఆయన తనయుడు నందమూరి బాలకష్ణ 'ఎన్టీఆర్ కథానాయకుడు', 'ఎన్టీఆర్ మహానాయకుడు' సినిమాలను తెరకెక్కించారు. ఇక ఆయన జీవిత చరమాంకంలో జరిగిన రాజకీయాల నేపథ్యంలో రామ్ గోపాల్ వర్మ 'లక్ష్మీస్ ఎన్టీఆర్' సినిమా రూపొందించారు. ఈ సినిమాలేవి బాక్సాఫీస్ దగ్గర సరైన ఫలితాలను అందుకోలేదు. చలన చిత్ర రంగంలో చెరగని ముద్ర వేసిన రామారావు.. ఆయన జీవిత చరిత్రపై తీసిన సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేకపోయాయి. ఏమైనా తెలుగు చలన చిత్ర చరిత్రలో ఎన్టీఆర్ ది తిరుగులేని ప్రస్థానం అనే చెప్పాలి.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం

నాటి దివిసీమ సహాయ కార్యక్రమాలలో పాల్గొంటున్న సమయంలోనే పేదల కన్నీళ్లు, కష్టాలు చూసి చలించిపోయారు ఎన్టిఆర్. మూడు దశాబ్దాలుగా తనను నటుడిగా ఆదరించిన ప్రజలకు ఏదైనా మంచి చేసి వారి రుణం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నారు ఆయన. అదే సమయంలో ఢిల్లీ పెద్దల అహంకారపు చెరలో తెలుగువారి ఆత్మగౌరవం అవమానాలు ఎదుర్కోవడం చూసి ఆ తెలుగు పౌరుషం రగిలిపోయింది. ఒక తెలుగుబిడ్డగా తెలుగువాడి తేజం ఏంటో ప్రపంచానికి చూపించాలంటే... తన రాజకీయ రంగ ప్రవేశం అనివార్యం అని భావించారు ఎన్టిఆర్. ఫలితంగా 1982 మార్చి 29న మధ్యాహ్నం 2.30 గటలకు హైదరాబాద్, న్యూ ఎంఎల్ఎ క్వార్టర్స్‌లో సభ జరిపి 'తెలుగుదేశం' పార్టీని ప్రకటించారు. "నేను తెలుగువాడిని, నాది తెలుగుదేశం పార్టీ, నా పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం" అంటూ చారిత్రాత్మక ఘట్టానికి ఊపిరి పోశారు.

ఏప్రిల్ 11, 1982న టిడిపి మొదటి బహిరంగ సమావేశం హైదరాబాద్, నిజాం కాలేజ్ గ్రౌండ్స్‌లో జరిగింది. మంగళ ప్రదమైన పసుపు రంగుపైన కార్మిక శక్తికి సంకేతమైన ఎర్రని చక్రం, రైతుకి చిహ్నమైన ఆకుపచ్చని నాగలితో పేదల పరిస్థితులను ప్రతిబింభించే తెల్లనైన కుటీరంతో తెలుగుదేశం పతాకాన్ని స్వయంగా తన చేతులతో గీసి రూపొందించారు ఎన్టిఆర్. మే 28, 1982న తిరుపతిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ యావత్ భారతావని దృష్టిని ఆకర్షించింది, ఎన్టీఆర్ ఒక అఖండ శక్తిగా అవతరించగలరని ప్రజలకు అర్ధమైంది.

జూన్ 14,1982 తెలుగునాట ప్రతి సామాన్యుడిలో రాజకీయ చైతన్యం కలిగించడానికి చైతన్య రథమెక్కి ప్రచార యాత్రకు కదిలారు ఆయన. కుమారుడు హరికృష్ణే రథసారథి. రాత్రి లేదు పగలు లేదు.

నటుడిగా తాను సంపాదించిన ఐశ్వర్యం, కీర్తి, వైభవం అన్నింటినీ మరిచి... సామాన్యుడి కోసం నడిరోడ్డుపై నిలిచాడు ఆయన. ఆ రోడ్డే ఆయనకు ఇల్లయ్యింది. తల్లి అయ్యింది. చెట్టు నీడే పడకగది అయ్యింది.

మొదటి ప్రచార యాత్ర 20 రోజుల పాటు తెలంగాణలో సాగింది. జూన్ 20న రాయలసీమలో అడుగు పెట్టి... జులై 1 నుంచి 5 వరకూ కోస్తాంధ్ర జిల్లాల్లో పర్యటిన సాగింది. అక్టోబర్ 3, 1982 న రెండవ ప్రచార యాత్రను ప్రారంభించారు. నవంబర్ 26, 1982 వరకూ 55 రోజుల పాటు జరిగిన ఈ 25 వేల కిలోమీటర్ల ప్రచార యాత్ర నభూతో-నభవిష్యతి అన్న తీరున సాగింది.దాదాపుగా 600 సభల్లో ప్రసంగించారు.

డిసెంబర్ 16, 1982న మళ్లీ మొదలైన ఎన్నికల ప్రచార యాత్ర... జనవరి 3, 1983 వరకూ నిర్విరామంగా కొనసాగింది. డిసెంబర్ 1982లో ఎన్నికల ప్రచారం సందర్భంగా 72 గంటల పాటు నిద్రాహారాలు మాని నిర్విరామంగా ప్రచారం సాగించారు ఎన్టిఆర్. 'ప్రపంచంలో ఇంతవరకూ ఎవ్వరూ ఇంత తక్కువ సమయంలో ఇన్ని చోట్ల, ఇన్ని లక్షల ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించ లేదు" అని నాటి మీడియా పేర్కొంది. తొలిసారిగా తెలుగువారి ఉనికి, తెలుగు ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి వచ్చింది.

పసివాడి నుండి పండు ముదుసలి వరకూ ఎన్టిఆర్‌ను 'అన్నగారు' అంటూ సంభోదించారు. 'చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా... గతమెంతో ఘనకీర్తి కలవోడా... " అంటూ చైతన్యరథం కదిలి వస్తుంటే జనం పులకరించారు.

జనవరి 5, 1983న జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో... కొత్తవారైనప్పటికీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు మహా మహా ఉద్దండులను సహితం మట్టి కరిపించి విజయం సాధించారు. వీరిలో ఇంజినీర్లు, డాక్టర్లు, లాయర్లు ఉండటం విశేషం. మహిళలను, బడుగు వర్గాల వారిని, వెనుకబడిన వర్గాల వారినీ గెలిపించి వారికి రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన పార్టీ టిడిపి మాత్రమే.

292 స్థానాలకు గాను 202 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ గెలిచింది. 60 స్థానాల్లో ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్ గెలిచింది.

"తెలుగుదేశం పిలుస్తోంది రా... కదలిరా!" అని అన్నగారు పిలిచిన పిలుపు ప్రభంజనమై... ఆ హెూరుగాలిలో బూఁస రాజకీయం తుడిచిపెట్టుకు పోయింది. పార్టీగా ఆవిర్భవించిన 9 నెలల కాలంలోనే తెలుగు భాషా సంస్కృతులకు అంతర్జాతీయ ప్రాభవం తీసుకొచ్చిన టిడిపి అధికారంలోకి వచ్చింది.

జనవరి 9, 1983: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 10వ ముఖ్యమంత్రిగా హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో ఎన్టిఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రజానేత బహిరంగ ప్రమాణ స్వీకారం చేయడం ఇదే ప్రథమం.

తన కుమారులతో నందమూరి తారక రామారావు





టిడిపి మహానాడు సందర్భంగా జిల్లా పసుపు రంగును పులుముకుంది. పసుపుపచ్చని బ్యానర్లు, జెండాలు, తోరణాలతో పండుగ వాతావరణం సంతరించుకుంది. తెలుగు మహిళలు ఇంటింటా తిరిగి బొట్టు పెట్టి మరీ ఈ పండుగకు ఆహ్వానించారు.

వైసిపి పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి

వైసిపి పాలనలో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయింది. మహానాడు గోదావరి జిల్లాలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. అమలాపురం నియోజకవర్గం నుంచి 15 వేల మందికి పైగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ మహానాడుకు తరలి వెళ్తున్నాం. చంద్రబాబు న్యాయకత్వంలో ఎన్నికల శంఖారావం పూరించడానికి ఈ మహానాడు వేదిక కానుంది. దీనికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి. వైసిపి పాలనలో అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టేశారు. యువతకు ఉపాధి లేదు. ఉద్యోగస్తులకు జీతాలు లేవు. మహిళలకు దిశా చట్టం ఉన్న రక్షణ లేదు. పారిశ్రామిక రంగం పూర్తిగా కుదేలైంది. పోలవరం ఎప్పుడు పూర్తి అవుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తయారైంది. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్వీర్యం చేశారు. మద్యం, ఇసుకలో భారీ అవినీతి. భవిష్యత్తులో రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునా నాయకత్వం ఎంతో అవసరం.

- పోతుల సుభాష్‌చంద్రబోస్, టిడిపి నాయకులు, అమలాపురం నియోజకవర్గం

వైసిపి హయాంలో రాక్షస పాలన

అడుగడునా రాక్షస పాలనే సాగుతుంది తప్ప అభివృద్ధి ఎక్కడా లేదు. కక్ష సాధింపు చర్యలు తప్ప ప్రజల సమస్యలను పట్టించుకునే దిక్కులేదు. వైసిపి ప్రభుత్వంలో ఎంఎల్‌ఎలు, మంత్రులతో పాటు ముఖ్యమంత్రి కూడా అదే దారిలో నడుసున్నారు. ప్రజలు ప్రభుత్వ అరాచక పాలన గురించి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో వారే తగిన గుణపాఠం చెబుతారు. ఇప్పటికైనా అధికార పక్షం రాక్షస పాలన మాని ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తే మంచిది.

- కోర్పు సాయితేజ, టిడిపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు

ఎన్నడూ చూడలేని అరాచక పాలన ఇది...

రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలు మారడం చూశాం. కాని ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అరాచక పాలన ఎప్పుడూ చూడలేదు. వైసిపి హయాంలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి ఎక్కడా లేదు. వారి విధానాలతో రాష్ట్రం కొన్ని సంవత్సరాలు వెనక్కి వెళ్లింది. రాబోయే రోజుల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది. దీనికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు.

- కోర్పు లచ్చయ్య దొర, టిడిపి సీనియర్ నాయకులు

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

అధికారం చేపట్టి నాలుగేళ్ల అయినా వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించడంలో టిడిపి ముందుంది. నేడు ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందించడంలో వెనుకబడింది. రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వానిదే గెలుపు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. అభివృద్ధి పథకాలు అందించే బాధ్యత టిడిపిదే.

- పోతుల మోహనరావు, టిడిపి గండేపల్లి మండల అధ్యక్షులు

రాబోయే ఎన్నికలకు మహానాడు నాంది

మహానాడు వచ్చే ఎన్నికలకు నాంది. ఈ సెంటిమెంట్‌తో రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో మహానాడు విజయవంతం అవ్వడం ఖాయం. ఈ మహానాడు వేదిక ఎన్నో తీర్మానాలను చేయడమే కాకుండా, ఎన్నికల మ్యానిఫెస్టోను కూడా విడుదల చేయనుంది. ఈ వేడుకల్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సైతం హాజరుకానున్నారు.

- ఉండవల్లి వీర్రాజు, కాకినాడ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్

సొసైటీ వ్యవస్థను నీరు గార్చారు

వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చి నాలుగేళ్ల గడిచినప్పటికీ రైతులకు అందుబాటులో ఉండే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను నిర్లక్ష్యం చేసింది. రైతులకు సీజన్ ప్రారంభమైందంటే తొలకరి, దాళ్వాలో సొసైటీలకు వచ్చి విత్తనాలు ఎరువులు వ్యవసాయ సాగు రుణాలు షార్ట్ టర్న్ లాంగ్ టర్మ్ రుణాలు వ్యవసాయ యాంత్రిక పరికరాలు తీసుకొని సాగుకు సన్నద్ధమయ్యే వారు. రైతు భరోసా కేంద్రాల పేరుతో ప్రభుత్వం సొసైటీలను పక్కన పడేసింది. ఆర్‌బికెల్లో సిబ్బంది పనితీరు సవ్యంగా లేదు. ఈ క్రాప్ బుకింగ్ నమోదు సక్రమంగా నిర్వహించిన దాఖలాలు లేవు. ఈక్రాప్ ప్రకారం ధాన్యం కొనుగోలు, రైతులకు పంట నష్టం భీమా పరిహారం, ఇన్పుట్ సబ్సిడీలు గందరగోళంగా మారాయి. ప్రస్తుత ఆర్‌బికెలకన్నా సొసైటీ వ్యవస్థ రైతులకు మేలు చేసింది.

- పైన్ని శ్రీనివాసరావు, సామర్లకోట సొసైటీ మాజీ అధ్యక్షులు

మహానాడు ద్వారా ఎన్నికల శంఖారావం

ప్రజాశక్తితో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సాధారణ ఎన్నికలకు సరిగ్గా ఏడాది కాలం ఉన్న నేపథ్యంలో టిడిపి మహానాడు కార్యక్రమం ద్వారా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారని ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రెండు రోజులపాటు తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించ తలపెట్టిన మహానాడుకు లక్షలాది మంది జనం తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కడియం, రాజమండ్రి పరిసర ప్రాంతాలన్నీ ఇప్పటికే పసుపు మయంగా మారాయని తెలిపారు. వైసిపి పాలనలో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉద్యోగాల కల్పనలో జగన్ యువతను మోసం చేశారన్నారు. అభివద్ధి కుంటి పడగా అక్రమాలు జోరందుకున్నాయన్నారు. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో పలు చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయని విమర్శించారు. అధికార పార్టీ నేతల అక్రమాలను అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు ఈ నేపథ్యంలో మెజారిటీ ప్రజానీకం మళ్లీ టిడిపి పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమం పూర్తయిన అనంతరం మహానాడు స్ఫూర్తితో అరాచక పాలన అంతం కావాలని, ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది

వనమాడి కొండబాబు, కాకినాడ మాజీ ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఈనెల 27,28 తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరిలో జరగనున్న మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు ప్రజాశక్తితో అన్నారు. రాష్ట్ర ప్రజానీకం భవిష్యత్తును మార్చే కీలక నిర్ణయాలు ఈ కార్యక్రమంలో జరుగుతాయన్నారు. వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో ప్రజలు విసుగు చెంది ఉన్న నేపథ్యంలో మహానాడుకు విశేష స్పందన లభిస్తుందన్నారు. వైసిపి అధికారంలోకొచ్చిన తర్వాత ఎక్కడా అభివృద్ధి జాడ లేదన్నారు. ఏవో కొన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పూర్తిగా అభివృద్ధిని విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. జగన్ పరిపాలనలో అవినీతి పెరిగి పోయిందని, అక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాకినాడ సిటీలో భూ కబ్జాల పర్వం కొనసాగుతుందన్నారు. అధికార పార్టీ నేతలే పేదల ఇళ్ల స్థలాలను కాజేస్తున్న సందర్భాలను గుర్తు చేశారు. ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే కబ్జా చేసేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో పాలన మారాలని, మళ్లీ చంద్రబాబుకు అవకాశం ఇవ్వాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ తరుణంలో నిర్వహిస్తున్న మహానాడుకు విశేష స్పందన ఖాయం అన్నారు.

నవరత్నాల పేర ప్రజలను ముంచేశారు

తోటకూర శ్రీనివాస్, టిడిపి సామర్లకోట మండల అధ్యక్షులు

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం నవరత్నాల పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి అన్ని వర్గాల మీద పన్నుల భారాలు మోపి మోసగించిందని టిడిపి సామర్లకోట మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్ అన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నవరత్నాలకు ప్రజలకు అందుతున్న పథకాలకు ఎక్కడ పొంతనలేదని విమర్శించారు. విద్యుత్, ఆర్‌టిసి ఛార్జీలు, చెత్త పన్ను, యూజర్ ఛార్జీలు, మద్యం ధరలు, సొంత బ్రాండ్ల అమ్మకము, ఇలా అన్ని రంగాల్లో పన్నులు పెంచి భారాలు వేసి జగన్ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచిందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఇంటింటికీ బియ్యం అని చెప్పి జనాన్ని మండుటెండలో రోడ్లపై నిలబెట్టి ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. సన్న బియ్యం పంపిణీ మాట దేవుడు ఎరుగు, కనీసం నాణ్యమైన బియ్యం రావడం లేదనన్నారు. గ్రామ పంచాయతీల కరెంట్ బిల్లుల బకాయిలు పేరుకుపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ప్రధానమైన పారిశుధ్యం, తాగునీరు కూడా గ్రామాల్లో అంతంత మాత్రంగా ఉందని తెలిపారు.

ఆర్‌బికెలతో రైతులకు ప్రయోజనం శూన్యం

పాలకుర్తి శ్రీనుబాబు, తెలుగు రైతు కాకినాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు

ప్రజాశక్తి- సామర్లకోట రూరల్

రైతు సంక్షేమం వల్లే వేస్తూ రైతుల కోసమే రైతు భరోసా కేంద్రాలంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని రైతు భరోసా కేంద్రాల వల్ల రైతులకు ఒదిగిందేమి లేదనీ తెలుగు దేశం పార్టీ రైతు విభాగం కాకినాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి(శ్రీనుబాబు) విమర్శించారు. మహానాడు నేపథ్యంలో ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. ఆర్‌బికెల్లో రైతులు సాగు వివరాలు ఈ-క్రాప్ లో నమోదు చేసినప్పటికీ ధాన్యం కొనుగోలు వచ్చేసరికి దళారులకే వరంగా మారుతున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా నీరుగార్చిందన్నారు. మే 10 వరకు సంభవించిన భారీ వర్షాలు, తుపాన్లు కారణంగా దాల్వా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఒక్కో రైతుకు పంటను ఒబ్బిడి చేసుకోవడానికి ఎకరాకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ అదనంగా ఖర్చు అయ్యిందన్నారు. తక్షణమే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా ఎకరాకు రూ.10వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది మే పదో తేదీ వరకు కట్ ఆఫ్ డేట్‌గా ప్రకటించి రైతులకి ఇన్‌పుట్ సబ్సిడీని ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రైతుల సంక్షేమం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. రాజమండ్రిలో ఈనెల 27,28వ తేదీల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు తరలివచ్చి తమ మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

చంద్రబాబుతో మరో సంచలన శకం

ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు పాలనతో మొదలైంది మరో సంచలన శకం. 'కదలి సాగుదాం మనం జన్మభూమికి... తల్లి పాల రుణం కొంత తీర్చుడానికి' అంటూ ప్రజలను పాలనలో భాగస్వాములను చేశారు. ప్రజల వద్దకు పాలన వచ్చింది.

ప్రభుత్వ ఉద్యోగాలు, విద్య, ఉపాధి రంగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. సంస్కరణల ద్వారా ఆర్థిక పునర్నిర్మాణం చేశారు. విద్యుత్ సంస్కరణలు, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, బీసీలకు 33 శాతం రిజర్వేషన్ బాబు పాలనలో సంచలనాలు. శాసనసభకు మొదటి దళిత మహిళా స్పీకర్. భారత లోక్ సభకు మొదటి దళిత స్పీకర్‌ను అందించిన ఘనుడు.

విజన్ 2020 అంటూ 20 ఏళ్ల ముందే గుర్తించి ప్రస్తుతం మనం అనుభవిస్తున్న వాటికి రూపునిచ్చారు. నాలెడ్జ్ ఎకానమీని అభివృద్ధి కోసం అమెరికాలో 14 రోజులు పర్యటించారు. హైదరాబాద్‌లో 1998లో ప్రారంభమైన హైటెక్ సిటీ ఒక అంతర్జాతీయ సంచలనం. జంట నగరాల రాజధానికి సైబర్ సిటీని చేర్చడం మాత్రమే కాదు ఔటర్ రింగ్ రోడ్డుకు ఒక రూట్ మ్యాప్ ఇచ్చింది, శంషాబాద్ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం తెచ్చింది కూడా చంద్రబాబే. ఈ-సేవా సెంటర్లు, రైతు బజార్లు వచ్చింది ఆయన హయాంలోనే.

2002లో 32వ జాతీయ క్రీడలను, 2003లో మొదటి ఆఫ్రో-ఆసియన్ గేమ్స్ ను నిర్వహించి తన పాలనా స్థాయిని, సమర్థతను నిరూపించుకున్నారు.

ఎన్టీఆర్ రూపంలో పేదలకు పట్టెడన్నం, కట్టుకోడానికి బట్ట, తలదాచుకోడానికి పక్కా ఇల్లు అందిస్తే... చంద్రబాబు సామాన్యుడి కలలకు రెక్కలు తొడిగి ఆకాశాన్ని అందుకునే అవకాశాలను అందించారు. ప్రజలకు ఏం కావాలో సమకూర్చుతూనే... మరోపక్క ప్రజలకు అక్కరలేని ఫ్యాక్షనిజం, మత ఘర్షణలు, రౌడీయిజం, నక్సలిజం వంటి వాటిపై ఉక్కుపాదం మోపారు. అరాచక శక్తులు 2003 అక్టోబరు 1న తిరుపతిలో అలిపిరి వద్ద క్లేమోర్‌మైన్‌లు పేల్చి హత్యాయత్నం చేశారు. అయినా ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు. 2004లో పార్టీ పరాజయాన్ని పొంది విపక్ష స్థానంలో ఉన్నప్పటికీ ప్రజల క్షేమాన్ని మరచిపోలేదు. బాబ్లీ ప్రాజెక్టు రూపంలో తెలుగు రైతుకు అన్యాయం జరుగుతుంటే ఒంటరిగా సరిహద్దులు దాటి మరీ పోరాడారు. మహారాష్ట్ర పోలీసుల దౌర్జన్యానికి ఎదురెళ్లి ప్రాణాలకు తెగించి పోరాడిన చంద్రబాబు తెగువ అనితర సాధ్యం. తెలుగు ప్రజల కోసం తన జీవితంలో తొలిసారి జైలుకు వెళ్లారు చంద్రబాబు. అన్నదాత కోసం ఆనాడు 8 రోజులపాటు నిరాహారదీక్ష చేశారు. ప్రజాసమస్యలు తెలుసుకోవడం కోసం... 2012 అక్టోబర్ 2 నుంచి 2013 ఏప్రిల్ 27 వరకూ 'వస్తున్నా మీ కోసం' అంటూ పాదయాత్ర చేపట్టారు. 63 ఏళ్ల వయస్సులో 208 రోజులపాటు, 2,817 కిలోమీటర్లు నడిచారు. ఎన్టీఆర్ చైతన్య రథయాత్ర తర్వాత... ప్రజల నుంచి అంతటి అపూర్వ స్పందన బాబు పాదయాత్రకే లభించింది. ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని ప్రభుత్వం పట్టించుకోకపోతే చంద్రబాబు స్వయంగా వెళ్లి బాధితులను ప్రత్యేక విమానంలో సురక్షితంగా వెంటబెట్టుకు రావడం ఒక అపూర్వ ఘట్టం.

2004 నుండి 2014 వరకు జరిగిన పాలనా విధ్వంసం కారణంగా... రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో రాజధాని కూడా లేని ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. అలాంటి నవ్యాంధ్రను తలెత్తుకునేలా తీర్చిదిద్దమని ఆంధ్రులు చంద్రబాబుకు బాధ్యత అప్పచెప్పారు. కొద్దిరోజులకే విశాఖపై హుదుద్ తుఫాను భీకర దాడిచేసింది. అయితేనేం తుఫానుకు ఎదురెళ్లి ప్రజలకు తోడుగా నిలిచాడు చంద్రబాబు. అది చేసిన విధ్వంసాన్ని వారం రోజుల్లోపే సరిదిద్దిన సమర్థుడు చంద్రబాబు. ప్రపంచ స్థాయి రాజధాని నగరాన్ని అందించడానికి అమరావతిని నిర్మించడానికి పూనుకున్నారు. ఆయనపై నమ్మకంతో రాజధాని కోసం 33 వేల ఎకరాలను ప్రజలు ఇచ్చారు. ఇక పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని దాదాపు తుది దశకు తీసుకురావడం, పట్టిసీమ పూర్తి... ఇలాంటివన్నీ చంద్రబాబుకు తప్ప అనితరసాధ్యం.ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ప్రజల పక్షంగా టిడిపి పోరాడేలా చేశారు.